

ఆలోచనల్లో నిజాయితీ, వాక్కులో ధైర్యం,
చేతల్లో నిబద్ధత ఉన్నవారే మనకు అవసరం.
- సరోజిని నాయుడు


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 15 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 18-10-2020 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## మహిళాజాతిపై జరుగుతున్న అకృత్యాలు, అఘాయిత్యాలపై జనసేనపార్టీ మహిళా విభాగం తరుపున ఎస్పీ గారికి ఫిర్యాదు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : సోషల్ మీడియా లో దీపిక కడారి అనే మహిళ చేసిన అసందర్భ వాక్యాలుకు గాను మరియు తూర్పుగోదావరిజిల్లా వ్యాప్తంగా మహిళాజాతిపై జరుగుతున్న అకృత్యాలు, అఘాయిత్యాలపై జనసేనపార్టీ మహిళావిభాగం తరుపున ex-మేయర్ శ్రీమతి సరోజ పొలసపల్లి గారు మర్యాదపూర్వకంగా SP గారిని కలిశారు. అలాగే వీరమహిళలు జయ లక్ష్మి ముత్యాల, కృష్ణవేణి సుంకర, రమ్య జ్యోతి పిల్లా, జ్యోతి దాలే, కాశీ రాణి గార్లతో జిల్లా SP గారికి వినతి పత్రం అందించి, పోలీస్ వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ తరుపున సరోజ గారు కోరారు. అలాంటి ప్రజా చైతన్య కార్యక్రమాల్లో మేము కూడా మీరు చేసే కార్యక్రమాలకు వీరమహిళల తరువున మా వంతు సహకారం అందిస్తాం అని తెలియజేసారు. SP గారు సానుకూలంగా స్పందించి సత్వరమే పటిష్ట చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు అని ex-మేయర్ సరోజ గారు తెలియజేశారు.

## విశాఖ లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు, జనసేన నాయకులు రఘు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ పట్నంలోని జనసేన కార్యాలయంలో అబ్దుల్ కలాం గారి 89వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం విశాఖ జనసేన నాయకులు బొడ్డేపల్లి రఘు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. రక్తదానం చేసిన జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శులు టి. శివశంకర్, బొలిశెట్టి సత్య నారాయణ, JSP దళం సతీష్ కుమార్, రఘు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డలకు రక్షణ ఇవ్వని చట్టాలు చేసి ప్రయోజనం ఏమిటి ?



న్యూస్ ( జనస్వరం ) : విజయవాడ నగరంలో ఇంజినీరింగ్ విద్యార్థిని దివ్య తేజస్విని ఓ ప్రేమోన్మాదికి బలైపోయిందని తెలిసి ఎంతో బాధపడ్డాను. ఉన్నత విద్యను పూర్తి చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఆశలతో ఉన్న తమ బిడ్డ హత్యకు గురికావడం కన్నవారికి గర్భశోకాన్ని మిగులుస్తుంది. కొద్ది రోజుల కిందటే విజయవాడలోనే చిన్నారి అనే నర్సు కూడా ఇలాగే ప్రేమ వేధింపుల బారినపడి చనిపోయింది. కోవిడ్ కేంద్రంలో ఎంతో సేవ చేసిన ఆ యువతిని... పెట్రోలు పోసి ఓ కిరాతకుడు హత్య చేశాడని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. దివ్య తేజస్విని, చిన్నారి కుటుంబాలకు నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ హత్యలు అత్యంత హృదయవిదారకం. రాష్ట్రంలో విద్యార్థినులు, యువతులపై లైంగిక లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యల కేసులు పెరుగుతుండటం దురదృష్టకరం. దిశ చట్టం చేశాం అని ప్రచారం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టం ద్వారా ఏం సాధించింది? ఆడబిడ్డలకు రక్షణ ఇవ్వని చట్టాలు చేసి ప్రయోజనం ఏమిటి... ప్రచారానికి ఉపయోగపడటం తప్ప. అత్యాచారాల సుల్లో కేసుల నమోదు విషయంలోనూ పోలీసు శాఖ స్పందన సక్రమంగా ఉండటం లేదు. ( వివరాలు 3లో )

## తెలంగాణలో జనసేన పార్టీ సర్పంచ్ పై కక్ష్య సాధింపు చర్యలు



తెలంగాణ ( జనస్వరం ) : తెలంగాణాలో జనసేన పార్టీ తరుపున గతంలో స్థానిక ఎన్నికల్లో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ సర్పంచ్ గా తాళ్ళపండు గౌడ్ గారు ఎన్నికయ్యారు. గెలిచిన ఏకైక సర్పంచ్ పై రాజకీయ ఒత్తిళ్ళు కలిగించి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. రైతు వేదిక నిర్మాణం లో అలసత్వం ప్రదర్శిస్తున్నాడనే నెపంతో పదవి నుంచి తర్నికల్ గ్రామ సర్పంచ్ ను సస్పెండ్ చేయడం వెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల గ్రేటర్ ఎన్నికల్లో జనసేన పోటీ చేయునున్నదని తెలిసి, జనసేన సర్పంచ్ అయినందునే కావాలనే దురుద్దేశంతోనే ప్రభుత్వం సస్పెండ్ చేసిందని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. అనేక పర్యాయాలు పాండు గౌడ్ ని టిఆర్ఎస్ లో చేరాలని ఒత్తిళ్ళు తెచ్చినా, తాను నమ్ముకున్న పవన్ కళ్యాణ్ ( వివరాలు 3 లో )

## నరవ కళ్యాణ మండపంను సాధించుకుందాం : పిలుపునిచ్చిన నరవ గ్రామ జనసైనికులు



విశాఖపట్నం ( జనస్వరం ) : 88వ వార్డ్ విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం నరవ గ్రామంలో ప్రజలందరికీ ఉపయోగపడే కళ్యాణ మండపంలో వార్డు సచివాలయం ఏర్పాటు చేశారు. జనసేన నాయకులు జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న కళ్యాణ మండపం వద్ద జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ధర్నా, నిరసన నిర్వహించారు. వార్డు సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామంలో ఉన్న కళ్యాణ మండపాన్ని స్థానిక అధికార పార్టీ నేతలు ప్రజల అనుమతి లేకుండా స్వాధీనం చేసుకుని సచివాలయ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఏడాదిన్నర కావస్తున్నా ఈ మండపాన్ని ఖాళీ చేయకపోవడం వల్ల ప్రజలు వివాహాది శుభకార్యాలు చెయ్యలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ వివాహాది శుభకార్యాలు చేసుకునే కళ్యాణ మండపంలో వార్డు సచివాలయం ఏర్పాటు చెయ్యడం పై గ్రామస్తుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది.

## SC, ST వ్యవసాయ భూముల మీద వైయస్ ఆర్ సీ పీ పార్టీ కన్ను : జనసేన పార్టీ రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్



అనంతపురం ( జనస్వరం ) : గత ప్రభుత్వాలు ఇచ్చిన వ్యవసాయ భూమి మీద ఎంతోమంది SC.ST ప్రజలు వ్యవసాయం చేసుకుంటూ గత కొన్ని సంవత్సరాలుగా వారి జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వ్యవసాయ భూములను వైయస్సార్సీపి పార్టీ స్థానిక నాయకుల అండతో దళారీలు కాజేయాలని చూస్తున్నారు. అక్కడ ప్రజలకు న్యాయం జరగాలంటే కేవలం జనసేన పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఆశించి రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ ను కలవడం ( వివరాలు 4 లో )

## అవనిగడ్డ నియోజకవర్గం, చల్లపల్లిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు కోసం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



అవనిగడ్డ ( జనస్వరం ) : అవనిగడ్డ నియోజకవర్గం, చల్లపల్లి మండలం చల్లపల్లి వాసుల దశాబ్దాల కల ఫైర్ స్టేషన్.. జనసేన పార్టీ అధ్వర్యంలో ఫైర్ స్టేషన్ కొరకు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర శాంతియుత నిరసన దీక్ష చెయ్యడం జరిగింది.. ఎన్నో సంవత్సరాల నుండి చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లో అగ్నిప్రమాదాలు జరిగి భారీగానే ఆస్తినష్టం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గానికి కేంద్ర బిందువుగా ఉన్న చల్లపల్లి మండలంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వలన ప్రతియేటా అగ్నిప్రమాదాలు జరిగి కొన్ని కోట్ల రూపాయల ఆస్తిని నష్టపోవాల్సివస్తుంది. ఈ సమస్యను పరిష్కరిస్తామని అటు అధికారులు, ఇటు నాయకులు హామీలు ఇవ్వడమే కనిపిస్తుంది కానీ, ఈ విషయంలో చల్లపల్లి మండలం పూర్తిగా నిరాదరణకు గురవుతుంది.

## సంపాదకీయం

# వ్యవసాయం - గ్రామీణ ఉపాధి హామీ పథకంకు అనుసంధానం - ప్రకృతి వ్యవసాయం



### వ్యవసాయం :

భారతదేశంలో వ్యవసాయం చేసే రైతులు 45% పైన ఉన్నారు. ప్రపంచంలో 12% వ్యవసాయ భూమి భారతదేశంలోనే ఉంది. కానీ ప్రపంచ మార్కెట్లో భారత్ కేవలం 30% మాత్రమే. అయితే దేశానికి వెన్నుముక అని నానుడి చాటిచెప్పే నాయకులు, పత్రికలు, మీడియా, చివరకు రైతుకు మద్దతుగా నిలవక రైతు వెన్నెముక విరుస్తున్న ప్రభుత్వాలు.

వ్యవసాయం యొక్క చరిత్ర పరిశీలిస్తే ఆదిమానవుడు వేటాడటం ద్వారా ఆహారాన్ని సముపార్జన చేసుకునే స్థితి నుంచి నెమ్మదిగా వ్యవసాయ పద్ధతులు నేర్చుకుని ఆహారాన్ని ఉత్పత్తి చేయడం నేర్చుకున్నాడు. పురాతత్వ శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం పప్పు దినుసులు, మొదలైన ఆహార పదార్థాలు, పశుపోషణ మొదలైన వృత్తులు క్రీస్తుపూర్వం 7000 లోని మధ్యధరా ప్రాంతానికి చెందిన దేశాల్లో బాగా వ్యాప్తి చెంది ఉండేవి. క్రీస్తు పూర్వం 3000 నాటికి ఈజిప్టియన్లు, మెసపటోమియన్లు పెద్దఎత్తున వ్యవసాయ పద్ధతులు, ఎరువులు వాడకం, సాగునీటి పద్ధతులు చేపట్టారు.

కానీ సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి కీలకాంశం. భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉండటానికి ఒక కారణం వ్యవసాయంలో పురాతన పద్దతులు పాటించడం. వ్యవసాయంలో యాంత్రీకరణ ప్రవేశపెట్టి ఆహార ధాన్యాల ఉత్పాదకత పెంచే నిమిత్తం మూడో ప్రణాళిక కాలం నుంచి చర్యలు చేపట్టినా స్వయం సమృద్ధి సాధించడం లో ఇంకా వెనుకబడే ఉన్నాం.

### మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు అనుసంధానం :

ముఖ్యంగా వ్యవసాయంలో దుక్కి దున్నడానికి, రసాయన ఎరువులకు, కలుపు తీయడానికి, గట్లు ఎత్తడానికి, మొక్కలు నాటడానికి, చివరికి పంట చేతికి వచ్చిన వరకు కూలీలు అవసరం. దీంతో రైతులు పంట నుంచి వచ్చే ఆదాయం కంటే చివరికి అప్పులు చేసే పరిస్థితి. కాబట్టి గ్రామీణ ఉపాధి హామీ పథకంకు వీటిని అనుసంధానం చేయాలి దీనివల్ల రైతు బ్యాంకులకు అప్పులు అయి సగటున రోజుకు 42 మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులను అప్పుడు బారిన పడకుండా రక్షించవచ్చు. దీని ద్వారా వలసలు నివారించి సుస్థిర జీవనోపాధి కల్పించవచ్చు.

గ్రామీణ స్థాయిలో ప్రతి పంచాయతీకి శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి ఉచితంగా రైతు పంటను నిల్వ చేసినట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. రైతుల దగ్గర పంటను ప్రభుత్వం గ్రామాలకు వచ్చి కొని రైతుకు పంట డబ్బును ఒక వారం రోజుల్లో చెల్లించగలగాలి. అలా చేయక ఒక నెల, రెండు నెలలు గడువు పెట్టితే, రైతులు ప్రభుత్వానికి పంటను ఇవ్వక డబ్బు అవసరం నిమిత్తం మధ్య దళారులకు ఇవ్వడం వలన తక్కువ డబ్బుకు పంట కొనడం వలన రైతు నష్టపోతున్నాడు. అలాగే ప్రతి రైతుకు ప్రభుత్వ వ్యవసాయ యంత్రాలు యంత్రపరికరాలు 80% రాయితీతో ఇవ్వాలి. ప్రతి ఎకరా దాటిన రైతులకు ఉచిత బోర్లు వేయాలి. మహారాష్ట్రలో, ఢిల్లీలో రైతులు రోడ్ల మీదకు వచ్చి మహాపాదయాత్ర అందరికీ గుర్తుండే ఉంటుంది. రైతు రోడ్డు మీద వచ్చే పరిస్థితి ఉంది అంటే దేశంలో రైతుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయంపై అవగాహన స్నేహితులకు కల్పించే దృష్ట్యా ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారిని నియమించి మార్కెట్ డిమాండ్ అనుగుణంగా మన పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలి. రైతుల మధ్య సమన్వయం కోసం, వారు చర్చించుకోవడం కోసం ప్రతి పల్లెకు రైతు వేదిక నిర్మించాలి. పంట నూర్పిళ్ళు కోసం రైతు కళ్లాలో లేదా ప్రభుత్వ భూమిలో ఉచిత కళ్ళాలు నిర్మించాలి. అవినీతి బెడద నుండి రైతును విముక్తి కలిగించే విధంగా వారికి భూమి హక్కు స్పష్టంగా ఉండేలా కొత్త రెవెన్యూ చట్టం తేవాలి. రైతులకు ఉచిత విద్యుత్ కనీసం 16 గంటలు అయినా ఇవ్వాలి. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో LCD వేసి రైతులకు పంటలపై, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి. పత్రికలలో ప్రతిరోజు ఒక పేజీ కేటాయించాలి. టీవీలో అవగాహన కల్పించే చర్చ జరగాలి.

ఇప్పుడు దక్షిణ భారతదేశంలో మొక్కజొన్న సాగు ఎక్కువగా జరుగుతుంది. మొక్కజొన్న కోళ్ల దానాకు ఉపయోగిస్తున్నారు. దేశంలో 2 కోట్ల 4 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతున్నట్లు అధికారిక లెక్కలు. కానీ ఇప్పుడు వర్షాలు కారణంగా గ్రామీణ ప్రాంతాలలో ఎండబెట్టే సమయంలో మొక్కజొన్న వర్షంకు తడవడంతో ఆ గింజలు నాని మొక్కలు మొలకెత్తి పంట పాడైపోయే పరిస్థితి. కావున ప్రభుత్వం వీరికి పరిహారం కల్పించి రైతులను ఆదుకోవాలి. పిల్ల కాలువల ద్వారా వ్యవసాయ భూములకు నీరు అందించి పంట భూమి పరిమాణం పెంచాలి. వ్యవసాయ రంగంలో డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ ప్రత్యేక కోర్సులు ఉన్నట్లుగానే ఇంటర్మీడియట్ నుంచే ఒక పాఠ్యాంశంగా వ్యవసాయం గురించి ఒక పాఠం పెట్టి విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించాలి. అలాగే పాఠ్యపుస్తకాలలో ఇంటర్ నుంచే ఒక పాఠంగా పెట్టి చట్టాలు, రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించి భయం పోగొట్టాలి. వ్యవసాయ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించాలి. విద్యార్థులకు భూమి పరీక్ష ప్రయోగశాలను ఏర్పాటు చేసి గ్రామాల్లోనే భూపరీక్షలు చేయాలి.

### ప్రకృతి వ్యవసాయం(సేంద్రియ వ్యవసాయం) :

ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం ప్రకృతి సిద్ధమైన ఎరువుతో చేసేది ప్రకృతి వ్యవసాయం. భారతదేశంలో క్రీస్తు పూర్వం నుండి బ్రిటిష్ పాలన వరకు వ్యవసాయం ప్రకృతి గానే జరిగేది. స్వాతంత్రం వచ్చిన తరువాత విదేశీ కంపెనీలు తమ కృత్రిమ ఎరువులు భారత్ లో విక్రయించడంతో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని భ్రమ కలిపించడంతో ఎరువులు ఎంచుకుని చివరికి పంట దిగుబడులు పెరగక 1970వ శకం నుండి రసాయన ఎరువులు ధరలు విపరీతంగా పెరిగి, అప్పులు తీర్చలేని పరిస్థితులకు రైతులు చేరుకున్నారు. దుక్కి దున్నాలన్నా, ఎద్దులు కొనాలన్నా, ట్రాక్టర్ దుక్కి అయినా, బ్యాంకు రసాయన ఎరువుల కోసం అప్పు కట్టలేని పరిస్థితితో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

పంటలు విషతుల్యమై ఆరోగ్యంపై ప్రభావం, భూ సారాన్ని కోల్పోవడం వంటి పరిణామాలు చివరకి రైతులు తమ పిల్లల్ని వ్యవసాయం కాకుండా ఉద్యోగం, వ్యాపారం వైపు మళ్ళేలా చేయడం జరుగుతుంది. అంతేకాకుండా వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ చేయడం వలన దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ భూములు తగ్గిపోయి ఆహార ఉత్పత్తి కొరత ఏర్పడి కూరగాయలు - ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ భయంకరమైన కారణాలే రైతులను తిరిగి పూర్వ సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లేలా చేశాయి.

భారతదేశంలో ఆచరిస్తూ వ్యవసాయంలో మూడు పద్ధతులు ముసనోబు పుమ్ఓకా(జపాన్), హ్యాన్ క్యూబో(కొరియా), పాలేకర్ పద్ధతి.

భారత దేశంలో పాలేకర్ పద్ధతి అతి ముఖ్యమైనది. ఈ వ్యవసాయం రసాయన వ్యవసాయానికి ప్రత్యామ్నాయం సేంద్రియ వ్యవసాయం. దీన్ని పవన్ కళ్యాణ్ లాంటి జనాదరణ ఉన్న వ్యక్తి ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమాలు చేసి ప్రోత్సహించండి శుభపరిమాణం. ఇలా ప్రముఖులు దీనిపై అవగాహన కల్పించి ప్రభుత్వం, పత్రికలు, మీడియా రైతును ప్రోత్సహించాలి. కొందరు ఉద్యోగులు బెంగళూరు, చెన్నై వంటి నగరాలలో ఉన్నత ఉద్యోగాలు చేసిన వారు సైతం తమ ఉద్యోగాలు సెలవులు ఉన్న సమయంలో సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టి లక్షలు సంపాదించిన వారు కూడా ఉన్నారు. వ్యవసాయం చేస్తే అమ్మాయిని ఇవ్వం అని ఆలోచించే ఆడపిల్లల తల్లిదండ్రులు ఆలోచన మార్చుకునే రోజు రావచ్చు.

### సేంద్రియ వ్యవసాయంలో మిశ్రమ పంటలు :

సేంద్రియ వ్యవసాయంలో మిశ్రమ పంటలు, పలు లేదా బహు పంటలు మరియు అంతర పంటలు తప్పని సరిగా సాగు చేయవలెను . వివిధ పంట మొక్కలు భూమిలోని వేర్వేరు లోతుల నుండి వాటికి కావలెను పోషక పదార్థాలను గ్రహిస్తాయి. కొన్ని పంటలు కలిపి మిశ్రమ పంటలుగా సాగు చేస్తే పంటలు బాగా పండుతాయి.కొన్ని పంటలు కలిపి వేస్తే పంట నష్టం వస్తుంది . కాబట్టి రెండు లేదా అంతకన్నా ఎక్కువ రకాల పంటలను వాటి అవసరాలను బట్టి సాగు చేయవచ్చును. అంతేగాక మిశ్రమ మరియు పలు పంటలను సాగు చేయడం వలన పురుగులు తాకిడిని తగ్గించవచ్చును. నేలను ఆరోగ్యంగా ఉంచుటలో మరియు సూక్ష్మజీవులు సహజ సిద్ధంగా పనిచేయడంలో పంట మార్పిడి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వివిధ రకాల పంట మార్పిడి పద్ధతులను ప్రాంతాలవారీగా చాలా కాలం ముందే నిర్ణయించారు. నేలను ఆరోగ్యంగా ఉంచుటలో మరియు సూక్ష్మజీవులు సహజ సిద్ధంగా పనిచేయుటలో పంట మార్పిడి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వివిధ రకాల పంట మార్పిడి పద్ధతులను ప్రాంతాలవారీగా చేయవలెను. నేల భౌతిక స్వభావం, నేల సారం వృద్ధి చెందుతుంది. నేలలో సుక్ష్మజీవుల వృద్ధికి, తద్వారా మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యతకు ఉపయోగపడి పంటల అధిక దిగుబడి దోహదంచేస్తుంది. నీటిని ఎక్కువ రోజులు నిల్వ చేసుకొనే సామర్ధ్యమును నేలకు ఆపాదించుతుంది. ఆహారపు అడవుల పద్ధతిలో భూమి లేనివారు, గ్రామీణ నిరుద్యోగులూ సమిష్టిగా ఖాళీగా ఉన్న భూములను కొద్దికాలం పాటు కౌలుకి తీసుకుని ఆ జీవావరణానికనువైన బహుళ ఉపయోగాలున్న అనేక రకాల చెట్లను నాటుతారు - అంటే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని ఆహారం, వంట చెరకు, పశుగ్రాసంతో పాటు ఫర్నీచర్ తయారీకి అవసరమైన కలపను కూడా కాలానుగుణంగా అందించ గలిగే విధంగా సరైన చెట్లనూ, పొదలనూ, తీగలనూ, గడ్డి జాతులనూ, దుంపలనూ తగినట్టుగా ఎంచుకోవడం. వైపరీత్యాల సందర్భంలో సంభవించే విషమ పరిస్థితులను ఎదుర్కోవడంలో ఈ పద్ధతి విజయం సాధించవచ్చు.

### రైతు గురించి గుంటూరు శేషేంద్ర శర్మ వ్రాసిన కవిత:

నేను డ్యాములు ఎందుకు కడుతున్నానో
తెలియదు
భూములు ఎందుకు దున్నుతున్నానో తెలియదు
నా బ్రతుకు ఒక సున్నా కానీ నడుస్తున్న, వేలు
కాళ్ళై నడిచే చెట్టు మనిషి
చెట్టు గా ఉంటే ఏడాదికి ఒక
వసంతమైనా దక్కేది
మనిషినై అన్ని వసంతాలు కోల్పోయాను

By
బోడసింగి రామక్రిష్ణ
ట్విట్టర్ ఐడి : @bodasingirk

### ఆడ బిడ్డలకు రక్షణ ఇవ్వని చట్టాలు చేసి ప్రయోజనం ఏమిటి?

( మొదటి పేజీ తరువాయి )

ఇటీవల తిరుపతిలో ఓ యువతిపై ఒక మత ప్రచారకుడు లైంగిక దాడికి పాల్పడ్డ ఘటనపై కేసు నమోదు చేయకపోతే ఆ బాధితురాలు 'స్పందన'లో ఫిర్యాదు ఇచ్చుకోవాల్సి వచ్చింది. పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించి.. మహిళల రక్షణ కోసం చట్టాన్ని బలంగా ప్రయోగించాలి. నిందితులకు కఠిన శిక్షలు విధించినప్పుడే.. మహిళలకు తమ రక్షణ కోసం ఉద్దేశించిన చట్టాలపై నమ్మకం కలుగుతుంది.

## దుగ్గుదూరు గ్రామం కొత్త వంతెనను అధికారులు తక్షణమే నిర్మించాలి: రామచంద్రపురం జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో వంతెన కూలిపోవడం కారణంగా మరియు ప్రక్కన ఉన్న రహదారి మార్గం కూడా పూర్తిగా నీరు మునిగిపోవడం జరిగింది. అక్కడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యి ఇరువైపులా రహదారి స్తంభించిపోవడం మరియు బ్రిడ్జ్ రహదారి నీటికి కొట్టుకొనిపోవడం, వంతెనకు రంధ్రాలు పడిపోవడం ప్రజలను తీవ్రమైన భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్య పై రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు దుగ్గుదూరు గ్రామం లోని ఆ వంతెనను సందర్శించి రైతులు తమ యొక్క సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ వంతెనకు సంబంధించిన అధికారులు తక్షణమే కొత్త వంతెనను నిర్మించాలని పోలిశెట్టి చంద్రశేఖర్ గారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో జనసేన సర్పంచ్ పై కక్ష్య సాధింపు చర్యలు

( మొదటి పేజీ తరువాయి )

అడుగు జాడల్లోనే, జనసేన పార్టీ సిద్ధాంతాలతో నడుస్తానని తేగేసి చెప్పటం తో స్థానిక టిఆర్ఎస్ నాయకులు పొందు గౌడ్ పై కుట్ర పన్ని రైతు వేదిక ని సాకుగా చూపించి, సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయటం జరిగింది. పందు గౌడ్ నాయకత్వం పై ఈర్ష్య తో ఈ కుట్ర పన్నారని లేకుంటే పక్కనే ఉన్న మండలంలో టిఆర్ఎస్ సర్పంచ్ రైతు వేదికకి ఇప్పటి కి స్థలం కేటాయించలేదు. మరి ఆ సర్పంచ్ ని సస్పెండ్ చేయకుండా ప్రభుత్వ అధికారి MPDO నిరంకుశ పాలనకు నిదర్శనం అని ప్రజలు అంటున్నారు. తెలంగాణ జనసేన పార్టీ ఈ సంఘటన పై న్యాయ సహాయం చేయవలసిందిగా తర్నికల్ జనసైనికులు కోరుతున్నారు.

## అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన గుడివాడ జనసైనికులు



కృష్ణా ( జనస్వరం ) : అబ్దుల్ కలాం గారి జయంతిని పురస్కరించుకొని కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో నిరుపేద కుటుంబాలకి నిత్యవసర సరుకులు అందించిన గుడివాడ పట్టణ జనసేన నాయకులు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని, ఆదుకునేది జనసేన మాత్రమే అన్నారు.

## క్యాన్సర్ బాధిత యువకుడికి అండ, రూ.26500 ఆర్థిక సహాయం చేసిన అవనిగడ్డ జనసైనికులు



కృష్ణా ( జనస్వరం ) : నాగాయలంకలో క్యాన్సర్ బాధిత యువకుడు శీలి మధు (నిరుపేద దళిత రిక్షా కార్మికుడు) చంటి కుమారుడు ఆరోగ్యం కుదుట పడటం కోసం జనసేన యువ హృదయాలను కదిలించాయి. కష్టాలు చూడగానే మేం ముందుంటాం అంటూ నడుం బిగించిన పవన్ కళ్యాణ్ జనసేన అభిమానులు తక్షణమే స్పందించి తెల్లవారేటప్పటికి తాము రూ.26,500 సమీకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడు తండ్రి చంటికి ఇచ్చారు. సేవకు మార్గం చూపిన మీరు ఉండాల్సిందే అని గ్రామ ప్రజలు కొనియాడారు.. ప్రముఖ న్యాయవాది జనసేన మాస్టర్ ట్రైనర్ రాయపూడి వేణుగోపాల్, సింహాద్రి కృష్ణప్రసాద్ చేతులమీదుగా ఆ కుటుంబానికి అందచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్, బొడ్డు విజయ్, బండ్రెడ్డి. మల్లిఖార్జున్, చిరుగోపి, అంకాల రావు, తోటశ్రీను, పాపారావు, మత్తి. సుబ్రమణ్యం, అభిమానులు పాల్గొని రమేష్, చంటి గార్లకు అందచెయ్యడం జరిగింది.

## మరోసారి మానవత్వం చాటుకున్న జనసేన పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషు కుమారి



పిఠాపురం ( జనస్వరం ) : మల్లం గ్రామంకి చెందిన ఊట రాజేష్ దివిలి వద్ద బైక్ యాక్సిడెంట్ అయ్యి బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి (రక్తం గడ్డ కట్టగా) కోమాలోకి వెళ్ళాడు. అర్ధరాత్రి కాకినాడ GGH కు తరలించారు. బ్రెయిన్ కి వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్ చెప్పారు పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషు కుమారి గారి దృష్టికి మల్లం జనసైనికులు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. వెంటనే స్పందించి తన భర్త డాక్టర్ మాకినీడి వీర ప్రసాద్ గారికి చెప్పగా, ఆయన అపోలో ఆసుపత్రికి పంపించి, అక్కడ కుదరక, ఇంకొక డాక్టర్ తో మాట్లాడినా, అక్కడ కుదరక వెంటనే న్యూరోసర్జన్ డా. అశోక్ గారిని సంప్రదించి ట్రీట్మెంట్ చేయించుటకు తగిన సహాయం చేసి, ప్రాణం కాపాడారు. ఆపరేషన్ సక్సెస్ అయింది. ఈరోజు శ్రీమతి మాకినీడి శేషుకుమారి గారు సన్రైజ్ హాస్పిటల్ కి వెళ్లి రాజేష్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టం ఉన్నచోట జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని పిఠాపురం ఇంచార్జ్ శేషు కుమారి తెలిపారు. రవి, వై. శ్రీనివాస్, పి. రాంబాబు, సత్తిబాబు, R. కన్యాక్రరావు P.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం, కాజులూరు మండలం, దుగ్గుదూరు గ్రామంలో అత్యధిక వర్షాలు కారణంగా రైతుల యొక్క పంట పూర్తిగా మనిషి లోతు వరకు నీటమునిగి పోయింది. నష్టపోయిన తమను ఈ ప్రభుత్వం ఏ రూపంలోనూ సహాయం అందటం లేదని కౌలు రైతులు, రైతులు అందరూ కలిసి శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారికి తెలియజేయడం జరిగింది. దీనికి సంబంధించిన వ్యవసాయ అధికారులు రైతులకు వెంటనే నష్టపరిహార సహాయం అందించాలని రైతే మన దేశానికి వెన్నుముక అని రైతులకు న్యాయం చేయాలని రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు తెలియజేయడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను జనసేన నాయకులు పరిశీలించడం జరిగింది. భారీ పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయారు. వరి పంట కూడా అక్కడ అక్కడ దెబ్బతిన్న పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా జిల్లాలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన సందర్భంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జనసేవలో జనసేన కార్యక్రమం



పిఠాపురం ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపులో భాగంగా పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషు కుమారి సూచన మేరకు పిఠాపురం మండలంలో వరద ఉధృతి కారణంగా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా కష్టం ఉన్నచోట జనసేన ఎప్పుడు ముందు ఉంటుందని చెప్పారు. జనసైనికులు కార్యకర్తలు అందరూ కలిసి.. రాపర్తి, పి రాయవరం, తిమ్మాపురం, ముంపు గ్రామాలలో పర్యటించి వారు పడే ఇబ్బందులు తెలుసుకుని వారికి బిర్యాని ప్యాకెట్స్ అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం మండలం జనసేన పార్టీ ZPTC అభ్యర్థి శ్రీ ఊట నానిబాబు (ఆదివిష్ణు) మరియు దువ్వా వీరబాబు, దేశినీడి సత్తిబాబు, దేశినీడి నాగ సత్యనారాయణ, వెంకటేష్ , జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం ఈ - వార పత్రిక నందు మీరు కూడా సంపాదకీయం రాసి మన జనస్వరం ద్వారా అందరితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే
whatsapp / Telegram : 9642067900
mail : janaswaramnews@gmail.com
పంపించి సహకరించగలరు.

SC.ST వ్యవసాయ భూముల మీద

వైయస్ ఆర్ సీ పీ పార్టీ కన్ను

( మొదటి పేజీ తరువాయి )

జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సాకే పవన్ కుమార్ ఎస్సీ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కుళ్ళాయప్ప గారితో కలిసి అక్కడ స్థానిక ప్రజలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది.

రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రురల్ మండల కేంద్రంలోని అలమూరు గ్రామానికి చెందిన SC,ST,BC కులాలకి చెందిన రైతులకు సంబంధించిన సర్వే నెంబర్ 503 లో 2005వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం వీరికి పట్టా మంజూరు చేయడం జరిగింది. ఐతే ఇప్పుడు వచ్చినా YCP ప్రభుత్వంలోని కొంతమంది YCP నాయకులు భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తుండడం అత్యంత దారుణం. అస్సయిమెంట్ ప్రకారం ఒక్కో కుటుంబాన్ని 5 ఎకరాల భూమిని ఉండాలని నిబంధనలు ఉన్నపటికీ 40ఎకరాలు నాదే అంటూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అంతే కాకుండా బరి తెగించి రాత్రి పూట కొంతమంది దుండగులు 5 సమత్సరాల నుండి పెంచుతున్న 60 మామిడి చెట్లు నరికేయడం చాలా బాధాకరం. అదేవిధంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో సచివాలయం కట్టాలని నెపంతో ఏళ్ళ తరబడి ఉంటున్న వారిని బెదిరించడం, వారిని భయందోళనకు గురి చేయడం అత్యంత బాధాకరం. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులని అరికట్టాలి, భారత రాజ్యాంగన్ని కాపాడాలి, హక్కుల ద్వారా మా భూములు మాకు వచ్చేవిధంగా చేపట్టాలని లేకుంటే భవిష్యత్తులో తిరుగుబాటు ఉద్యమాలకు శ్రీకారం చుడుతాం అని అన్నారు. మా హక్కులను మేము కపాడుకుంటాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం SC, ST,BC భూములను దృష్టిలో పెట్టుకొని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ చేస్తున్నాయి అన్నారు. అంతేకాదు దళితుల భూముల జోలికి వస్తే చూస్తూ ఊరుకోము అని హెచ్చరించారు.

## గొల్లప్రోలు ఇ బి సి కాలనీని సందర్శించిన పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి



తూర్పు గోదావరి ( జనస్వరం ) : గొల్లప్రోలులో ఈబిసి కాలనీని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ గత రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా సుద్ద కాలవ నుండి వస్తున్న నీరు వల్ల ఇబిసి అంతా మునిగి పోయిందని తెలియజేసారు. ఇక్కడ ఉన్న ప్రజలందరూ ఇబ్బందికరంగా జీవిస్తున్నారని, ఇళ్లలోకి నీళ్లు వచ్చాయని తెలియజేసారు. గత 40 సంవత్సరాలనుండి కూడా ఇదే పరిస్థితి ఉందని పాలకులు వస్తున్నారు పోతున్నారు. కానీ, మాకు పరిష్కారం చేయలేదని ప్రజలు వాపోయారు అని తెలియజేసారు. గత ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని ఈ సందర్భంగా తెలియజేసారు. ఇప్పటి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుద్ద కాల్వను ఆధునీకరణ చేసి గొల్లప్రోలు ఇబిసి కాలనీ వాసులకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కష్టం ఉన్నచోట జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మర్రి దొరబాబు, గొల్లపల్లి వీరబాబు, సుబ్బు, రఘు, కార్యకర్తలు జనసైనికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మదనపురం గ్రామ పంచాయతీలో జనసేన జెండాను ఆవిష్కరించిన పాతపట్నం జనసేన అభ్యర్ధి గేదెల చైతన్య



శ్రీకాకుళం ( జనస్వరం ) : "పల్లెపల్లెకు జనసేన" కార్యక్రమంలో భాగంగా చైతన్య గారు మదనాపురం పంచాయితీ కి వెళ్ళడం జరిగింది. మదనపురం గ్రామ పంచాయతీలో జనసేన జెండా దిమ్మను పాతపట్నం నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే అయిన శ్రీ చైతన్య గారు ఆవిష్కరించడం జరిగింది..

## ఎచ్చెర్ల ఎస్ ఐ ని అభినందించిన ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు



ఎచ్చర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ కు అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం అత్యున్నత 'జీవనరక్షా' పతకానికి ఎంపిక చేసింది. మెళియాపుట్టి పోలీస్ స్టేషన్ లో పనిచేసినప్పుడు ఆయన ప్రదర్శించిన ధైర్య సాహసాలను గుర్తించి ఈ అత్యున్నత పతాకానికి ఎంపిక చేశారు. తీత్లి తుఫాను సమయంలో ముగ్గురు ఒడిశా పోలీసులను కాపాడినందుకు ఈ గౌరవం దక్కింది. దీనికి గాను ఎచ్చెర్లపోలీసు స్టేషన్ కు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు స్వయంగా వెళ్లి మరింత ఉన్నత స్థానానికి వెళ్తారు అని అభినందించి, శాలువాతో సత్కరించారు.

## రాజధానిని మూడు ముక్కలు చేయటం దుర్మార్గం.. జగ్గయ్యపేట జనసేన పార్టీ నాయకులు




జగ్గయ్యపేట ( జనస్వరం ) : రాజధాని కోసం 300 రోజులుగా అమరావతి రైతులు చేస్తున్న పోరాటానికి సంకీభవంగా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో గల జనసేన కార్యాలయం ఎదుట నియోజకవర్గ జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ మరియు బాడిశ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష చేపట్టి అనంతరం బస్టాండ్ సెంటర్ నందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతతూ ఆరోజు ప్రతిపక్ష నేతగా 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ప్రజలకి అసెంబ్లీసాక్షిగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని చెప్పి ఈరోజున రాజధానిని నిర్మించలేక, దోచుకున్న భూములకు రేట్లు పెంచుకోటానికి రాజధాని మార్పు నిర్ణయాన్ని తీసుకున్నారు అని వారు తెలిపారు. ఒక్క అవకాశం ఒక్క అవకాశం అని రాష్ట్ర ప్రజలకు మాటలు చెప్పి 151 సీట్ల అధికారాన్ని చేపట్టి ఈరోజున ఒక తుగ్లక్ నిర్ణయాన్ని తీసుకుని రాష్ట్ర ప్రజలని మభ్య పెడుతున్నారు. ఆరోజున అమరావతి కోసం సుమారుగా 34 వేల ఎకరాల భూమిని రైతులు రాజధాని కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని నమ్మి ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది అని, ఆరోజున ఆయన ఒక పూర్తి స్థాయి రాజధానిని నిర్మించకుండా అదే విధంగా మరి అటు రైతులకు కానీ ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకి కానీ ఇదే మన రాజధాని అని పూర్తి స్థాయి భరోసా అనేది కల్పిచకుండా, ఈరోజున ఆయన ఓడిపోయి ప్రతిపక్ష హోదాలో ఉండి అమరావతి రైతుల కోసం అండగా నిలవకుండా ఈయన ఈయన కుమారుడు కరోనాని అడ్డంపెట్టుకుని వెళ్లి హైద్రాబాద్ లో కూర్చున్నారు. పవన్ కళ్యాణ్ గారు అమరావతి ప్రాంత రైతుల సాక్షిగా మాట ఇచ్చారో ఆ మాటకి ఆయన జనసేన పార్టీ కట్టుబడి ఉంది, ఉంటది అని, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటది అని, అది కేవలం ఒక్క జనసేన పార్టీ వలన పవన్ కళ్యాణ్ గారి వలన మాత్రమే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు నాయకులు తునికపటి శివ, నవీన్, చారి, త్రిశాంత్, నాగ, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నీట మునిగిన ఇళ్ళు, 3 కుటుంబాలకు ఆర్థిక సహాయంగా రూ. 10,000 చేసిన పోతవరం జనసైనికులు



పశ్చిమ గోదావరి ( జనస్వరం ) : గోపాలపురం నియోజకవర్గము పోతవరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో వర్షాలు కారణముగా 3 ఇల్లు నీట మునిగాయి. ఆ కుటుంబాలకు పోతవరం జనసైనికులు 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ కుటుంబాలకు రైస్ ప్యాకెట్లు మరియు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ సహాయ సహకారాలు జనసైనికులు వారి సొంత ఖర్చులతో చేయడం జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ, జనసైనికులు అండగా ఉంటామని తెలిపారు.

## ఖమ్మం జిల్లాలో ఒక ఉన్మాది చేతిలో బలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 13 ఏళ్ల మైనర్ బాలికకు ఆర్థిక సహాయం



ఖమ్మం ( జనస్వరం ) : ఒక ఉన్మాది చేతిలో బలై గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 13 ఏళ్ల మైనర్ బాలిక నరసమ్మ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో ఆ కుటుంబానికి ఎన్నారై జనసైనికులు బాబీ నాయుడు, కునుకు రామకృష్ణ మరియు ఖమ్మం జిల్లా జనసైనికులు సునీల్, పవన్ మరియు జనసేన వీర మహిళ రమ్యశ్రీ కలిసి ఆర్థిక సహాయం అందించారు.

## జనసేవ సమాజసేవలో మెగా ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షుడు రాహుల్ సాగర్



కర్నూలు ( జనస్వరం ) : సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా స్థానిక గురు రాఘవేంద్ర అనాధ ఆశ్రమం నందు నిత్యావసర సరుకులు బియ్యం ప్యాకెట్లు ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్, భరత్ సాగర్ లో మాట్లాడుతూ సాయి ధరంతేజ్ గారి పుట్టినరోజు వేడుకలు పిల్లల మధ్య జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తమకు తోచిన విధంగా ఎంతో కొంత సమాజానికి సేవ చేయాలన్న ఏకైక ఉద్దేశ్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాలో నరసింహ, విక్రమ్, శివ, జనసైనికులు, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### 90 శాతం నదులు కలుషితమైపోయాయి

గంగా నది ప్రక్షాళన చేసి ఆ జలాలు పవిత్రతను కాపాడి నిరాఘాటంగా ప్రవహింపచేయాలని ప్రొఫెసర్ జి.డి.అగర్వాల్ గారు చేసిన ప్రాణత్యాగం అందరిలో స్ఫూర్తి నింపాలని పర్యావరణవేత్తలు అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ జి.డి.అగర్వాల్ గారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ ‘మన నుడి మన నది’ వెబినార్ సదస్సులో పాల్గొన్న ‘వాటర్ మ్యాన్‘ శ్రీ రాజేంద్ర సింగ్, స్వామి శివానంద సరస్వతి, ప్రొఫెసర్ విక్రమ్ సోనీ, ప్రొఫెసర్ సాగర్ ధార మాట్లాడుతూ ప్రొఫెసర్ అగర్వాల్ గారి ఆలోచనలు, ఆశయాలను గుర్తు చేసుకున్నారు. శ్రీ రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ “ఆయన ఆత్మబలిదానం ఇవ్వలేదు కేవలం శరీరాన్నే బలిదానం ఇచ్చారు. అత్మ ఎప్పుడూ గంగా నది చుట్టూనే ఉంటుంది. అగర్వాల్ జ్ఞాపకార్థం సనంద్ భాగ్ పార్క్, పరిశోధన చెయ్యడానికి సనంద్ పీర్, ‘సనంద్ పురస్కార్, స్మృతికి చిహ్నంగా సనంద్ కుంభ్ ఏర్పాటు చేయడం జరిగింద’ని తెలియజేశారు.

విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి శ్రీ ఇ.ఎ.ఎస్. శర్మ మాట్లాడుతూ “గంగా నదిని ప్రక్షాళన చేసి, నది పవిత్రను కాపాడాలని 111 రోజులు, నిరాహార దీక్ష చేసి జి.డి అగర్వాల్ గారు ప్రాణ త్యాగం చేశారు. కాన్పూర్ ఐఐటీలో అధ్యాపకుడిగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిలో మెంబర్ సెక్రటరీగా సేవలందించిన ఆయన... అవన్నీ వదిలేసి గంగా జలాలు నిర్మలత్వాన్ని పరిరక్షించుకోవడానికి సన్యాసం స్వీకరించారు. ప్రకృతి ఇచ్చిన జలవనరులను మనమే మన చేతులతో నాశనం చేసుకుంటున్నాం. ఇవాళ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ నదిని చూసిన కాలుష్య వ్యర్థాలతో నిండిపోయింది. సెంట్రల్ వాటర్ కమిషన్, కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా రిపోర్టు ప్రకారం 90 శాతం నదుల్లో కాలుష్యం ఉంది. ఒక్క నదులే కాదు చెరువులు, కాలువలు, భూగర్భ జలాలు సైతం కాలుష్యానికి గురయ్యాయి. 51ఏ అధికరణ ప్రకారం పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆ బాధ్యతను అందరం క్రమశిక్షణతో నిర్వర్తించినప్పుడే కాలుష్యాన్ని నియంత్రించగలం” అన్నారు... శాస్త్రవేత్త శ్రీ కలపాల బాబురావు మాట్లాడుతూ “నాగరికత ప్రారంభమైనప్పుడే కాలుష్యం మొదలైంది. ప్రపంచంలో ఇవాళ కాలుష్యం లేని నది లేదు. మా చిన్నప్పుడు కాన్సర్ అనే మాట చాలా అరుదుగా వినేవాళ్లం. ఇప్పుడు ఏ గ్రామంలో చూసి అదే మాట వినిపిస్తుంది. పర్యావరణ పరిరక్షణపై ఎక్కడ చర్చా కార్యక్రమాలు జరిగినా నియంత్రణ గురించే మాట్లాడతాం తప్పితే నివారణ గురించి మాట్లాడం. నివారణ లేకుండా నియంత్రణ అసాధ్యం. పర్యావరణాన్ని కాపాడటం ప్రభుత్వాలు బాధ్యతగా గుర్తించినప్పుడే కాలుష్యాన్ని అరికట్టగలం. రాజకీయాలకు అతీతంగా ప్రజా ఉద్యమంతోనే పర్యావరణాన్ని రక్షించుకోగలం” అన్నారు. డాక్టర్ యారాడి కృష్ణమూర్తి మాట్లాడుతూ “సోంపేట ఉద్యమం ప్రపంచ స్థాయిలో అందరికి తెలిసిందంటే దానికి కారణం సామాన్య ప్రజలే. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మా హక్కు అంటూ అన్ని వర్గాల ప్రజలు భావించి ఉద్యమంలో పాల్గొని ప్రజా ఉద్యమంగా మార్చారు” అని తెలిపారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి (పర్యావరణం) శ్రీ బొలిశెట్టి సత్య అధ్వర్యంలో సాగింది.

### తెలుగు రాష్ట్రాలపై పగబట్టిన ప్రకృతి

తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం చోటు చేసుకోవడం. దురదృష్టకరం. కరోనా దెబ్బతో తల్లడిల్లిపోతున్న ప్రజలకు వాయుగుండం రూపంలో ప్రకృతి తీరని శోకాన్ని మిగిల్చింది. తెలంగాణలో 13 మంది, ఆంధ్రప్రదేశ్ లో ఆరుగురు జల విలయం కారణంగా ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. హైదరాబాద్ పాతనగరంలో ఇల్లు కూలి ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మృతి చెందడం చాలా విషాదకరం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగాన్ని ఈ ప్రకృతి విపత్తు తీవ్రంగా దెబ్బ తీసింది. వరి, మొక్కజొన్న, పత్తి, మిరప వంటి పంటలతో పాటు ఉద్యాన పంటలను సైతం ఈ వర్షాలు విడిచిపెట్టలేదు. లక్షన్నర ఎకరాలలోని పంట నాశనమై రైతులకు సుమారు రూ.400 కోట్ల నష్టం వాటిల్లడం ఎంతో ఆవేదనను కలిగిస్తోంది. కృష్ణా, గోదావరి నదులతోపాటు రెండు రాష్ట్రాలలో ఏర్లు, వాగులు, వంకలు, చివరకు చెరువులు సైతం ఉగ్రరూపంతో ప్రజలను ముంచెత్తుతున్నాయి. ఇంతటి భారీ వరాలు ఈ వందేళ్లలో కురవలేదని రికార్డులు వెల్లడిస్తుంటే పరిస్థితి ‘ఎంత భయానకంగా ఉందో అర్ధమవుతుంది. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఆపన్నులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యుత్, రవాణా సౌకర్యాలకు అంతరాయం ఉన్నచోట తక్షణం పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలి. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, రైతులకు ఉదారంగా నష్టపరిహారాన్ని అందించాలి. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. ఈ ఆపత్కాలంలో జనసైనికులు తమవంతు చేయూతను అందించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మరో రెండు రోజులు ఇదే స్థాయిలో వరాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కురిసిన భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగుతున్నాయి. నాలాలు కూడా ప్రమాదకరంగా మారాయి. ప్రజలెవరూ బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నాను.

### ఇంజినీరింగ్ విద్యార్థులకు పరీక్షల నిర్వహణపై పునరాలోచన చేయండి

విద్యార్థులు, వారి తల్లితండ్రులు మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షల నిర్వహణపై విద్యార్థులు, వారి, తల్లితండ్రుల్లో నెలకొన్న ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి పరిగణనలోకి తీసుకోవాలి. కరోనా మూలంగా మార్చి నెల నుంచి విద్యాసంస్థలు మూతపడ్డ క్రమంలో తమకు సెమిస్టర్ పరీక్షల సమాచారం కూడా సక్రమంగా ఇవ్వకుండా పరీక్షల షెడ్యూల్ ప్రకటించి ఏర్పాట్లు చేయడంపై విద్యార్థులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో వేల కొద్దీ కరోనా పాజిటివ్ కేసులు వస్తున్నాయి... ఈ ఇబ్బందికర పరిస్థితుల్లో పరీక్షలకు వెళ్లాలంటే భయంగా ఉందని విద్యార్థులు, వారి తల్లితండ్రులు జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సెమిస్టర్ లో ఎనిమిది పరీక్షలు ఉంటాయనీ, ప్రస్తుతం స్వస్థలాల్లో ఉన్న విద్యార్థులను మళ్ళీ కాలేజీలు ఉన్న ప్రాంతానికి ఎలా పంపించాలని కన్నవారు ఆవేదన చెందుతున్నారు. అలాగే సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులు ఏ మేరకు సన్నద్ధమై ఉన్నారో కూడా జె.ఎన్.టి.యూ... వర్గాలు కూడా సరిగా అంచనాకు రాలేదు. వారి ఆవేదనను సంబంధిత విశ్వవిద్యాలయాలకు చెబుతున్నా స్పందించుకుండా పరీక్షల నిర్వహణకే ముందుకు వెళ్ళడం భావ్యం కాదు. మానసిక ఒత్తిడిలో ఉన్న విద్యార్థుల గురించి ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి సానుకూలంగా ఆలోచించాలి. ఇతర రాష్ట్రాల విద్యాశాఖలు, ఎన్.ఐ.టీలు సెమిస్టర్ పరీక్షల నిర్వహణలో అనుసరించిన విధానాలను, యూజీసీ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలి. సెమిస్టర్ పరీక్షల నిర్వహణను నిలుపుదల చేసి విద్యార్థులపై మానసిక ఒత్తిడిని తగ్గించాలి.

### శ్రీ కలాం గారు అడుగుజాడల్లో జనసేన పయనం

శ్రీ ఎ.పి.జె.అబ్దుల్ కలాం గారు... ప్రాతఃకాల స్మరణీయుడు. గొప్ప మార్గదర్శి. ఏ కోణంలో చూసినా ఈ తరంలో ఆయన ఒక అద్భుతం. ఆయన జీవితం ఆసాంతం మనకు ఒక పాఠమే. దేశం కోసమే పుట్టి దేశం కోసమే జీవించిన ధీరోదాత్తుడు. రాకెట్ శాస్త్రాన్ని అవపోసనపట్టి దేశ ఆయుధ తూణీరానికి ఎన్నో క్షిపణులను, అణ్వాయుధాలను అందించిన దేశ భక్తుడు. శత్రువు మన దేశం వైపు కన్నెత్తి చూడడానికి భయపడేలా దేశ రక్షణ వ్యవస్థకు రూపకల్పన చేసిన దార్శనికుడు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ వ్యక్తిగా అవతరించారు. రాష్ట్రపతి స్థాయికి ఎదిగినా ఒదిగి ఒదిగి జీవించడం ఎందరికి సాధ్యం... ఒక్క శ్రీ కలాం గారికి తప్ప! మిస్సైల్ మాన్ అని కీర్తించినా.. భారత రత్నతో గౌరవించినా వినమ్రునిగానే భాసిల్లారు. వాగ్గేయకారుడు శ్రీ త్యాగరాజస్వామి వారి “ఎందరో మహానుభావులు “కృతిని అత్యంత ఇష్టపడే శ్రీ కలాం గారు భారతీయుల గుండెల్లో “మహానుభావుడు”గా మిగిలిపోయారు. శ్రీ కలాం గారి స్ఫూర్తితోనే జనసేన ఎన్నికల ప్రణాళిక రూపుదిద్దుకుంది. ఆయన చూపిన మార్గంలోనే నా రాజకీయ ప్రయాణం కొనసాగుతోంది. దేశానికి ఇవ్వడమే తప్ప దేశం నుంచి ఏమి తీసుకోని ఆయన ఔన్నత్యమే నాకు శిరోధార్యం. ఈ రోజు ఆ మహానుభావుని జయంతి. ఈ పర్వదినాన నా పక్షాన, జనసేన శ్రేణుల పక్షాన ఆయనకు భక్తితో అంజలి ఘటిస్తున్నాను అని జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

## జనసైనిక్ పంచ్

శ్రీనివాస్ కుసుమపూడి (జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి)

- గాల్లో ‘వేల కోట్ల ఆస్తులు సంపాదించడం, వేల ఎకరాలు మాయం చేయడం’ అంటే మామూలు విషయం కాదు. ‘క్విడ్ ప్రో కో’ అంటే ఏమిటో కూడా తెలియని మన అమాయక మేనమామకే అది సాధ్యం!
- ఒక ఆడపిల్లకు జరిగిన అన్యాయాన్ని ఖండించడానికి కూడా కులం, మతం, ప్రాంతం, అధికారంలో ఉన్న పార్టీ, వచ్చిన ప్రచారం... లాంటి అంశాలన్నీ పరిశీలించి, తదనుగుణంగా స్పందించే నాయకులు, మేధావులు, మీడియా ఉన్న దేశం బహుశా మనదేనేమో?!

### శ్రీ జి.డి.అగర్వాల్ గారి స్ఫూర్తితో నదులను పరిరక్షించుకోవాలి

నదులు సహజసిద్ధంగా, కాలుష్య రహితంగా ప్రవహించాలని, అప్పుడే సమాజం బాగుంటుందని ప్రొఫెసర్ జి.డి.అగర్వాల్ గారు చెప్పేవారు. గంగా నదిని ప్రక్షాళన చేసి, నది పవిత్రతను కాపాడాలంటూ చేసిన 111 రోజులు నిరాహార దీక్ష ఆయనను బలి తీసుకుంది. ఆయన మనకు దూరమై ఈ నెల 11వ తేదీకి రెండేళ్లు అవుతుంది. కాన్పూర్ ఐఐటీలో ఆచార్యులుగా పనిచేసిన అగర్వాల్ గారు తర్వాత సన్యాసం స్వీకరించి గంగానది ప్రక్షాళన కోసం పోరాటం చేశారు. బెషధాలతో కూడిన గంగా జలం దేశానికి లభించాలనే లోతైన ఆలోచనలతో ఆయన ప్రాణ త్యాగం చేశారు. గత ఏడాది హరిద్వార్ మైత్రి సదన్ ఆశ్రమానికి వెళ్లి ఆయనకు నివాళులు అర్పించాను. ఈ ఏడాది కోవిడ్ పరిస్థితుల వల్ల వెళ్లలేకపోతున్నాను. దేశంలోని ఏ నది కాలుష్యానికి గురి కాకూడదని ఆయన చేసిన పోరాటం అందరం ఆచరించదగినది. ఏ జలాన్నైనా గంగతో పోలుస్తారు. ఎందుకంటే గంగా జలం అంత పవిత్రమైనది. జనసేన చేపట్టిన ‘మన నుడి - మన నది’ కార్యక్రమానికి ప్రేరణ కల్పించింది కూడా జి.డి.అగర్వాల్ గారే. రాజకీయాలకు అతీతంగా పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాను. ఆ స్ఫూర్తితో నదులను పరిరక్షించుకోవాలి.



ధార్మిక రత్న పురస్కార గ్రహీత ప్రముఖ కళా దర్శకులు శ్రీ ఆనంద సాయి గారిని అభినందించి సత్కరించిన జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారు. అత్యంత నిష్ఠతో యాదాద్రి ఆలయ నిర్మాణంలో పాలు పంచుకోవడం ప్రశంసనీయమని పేర్కొంటూ, ధార్మికరత్న పురస్కారం దక్కడం సముచితమని హర్షం వ్యక్తం చేశారు.

## జనసేనాని పిలుపుతో వరద ముంపుకి గురైన కుటుంబాలకి ఆహార పొట్లాలు పంపిణీ చేసిన పోతురెడ్డి అనిత



కృష్ణ ( జనస్వరం ) : వరదలు వచ్చి ఇల్లు నీట మునిగి, తినడానికి తిండిలేక ఇబ్బంది పడుతున్న కృష్ణ లంక, రణదీవినగర్, 21 వ డివిజన్ వాసులకు నేనున్నాను అంటూ జనసేన డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పోతురెడ్డి అనిత గారు సుమారు 400 ఫుడ్ ప్యాకెట్( వెజిటేబుల్ బిర్యాని) పంచారు. పోతురెడ్డి అనిత గారు మాట్లాడుతూ జనసేనాని ఇచ్చిన పిలుపుతో వరద ముంపులకు గురి అయిన కుటుంబాలకు తూర్పు విజయవాడలో సహాయం చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పునరావసా కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన కృష్ణా గుంటూరు సంయుక్త పార్లమెంటరీ కమిటీ సభ్యులు శ్రీ అమ్మిశెట్టి వాసు గారు, రావి సౌజన్య గారు, మాకినీడు నీరజ గారు, తోట మోహన్ కృష్ణ గారు, యన్నమనేని కృష్ణ గారు, సలాది భాను కుమార్ వంగవీటి ఏసు, ఎడవల్లి సతీష్, విన్నకోట సురేంద్ర, పోతిరెడ్డి మౌనిష నాయుడు, మహంతి సతీష్ జీవి, ఆర్ జగదీష్, సలాది వంశీ ప్రసాద్, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు రవాణా సౌకర్యాలను పునరుద్దరించాలని అధికారులను విన్నవించిన జనసేన నాయకులు పీలా రామకృష్ణ



విశాఖపట్నం (జనస్వరం) : విశాఖపట్నంలోని 38J బస్సు తన రవాణ సేవలని నిలిపి వేసి నందున ఈ ప్రాంతాలలో నివసిస్తున్నా కార్మికలు, విద్యార్థులు మరియు సినీయర్ సిటిజన్ లు ఈ బస్సు రవాణాపై ఆదారపడి ఉన్నారు. Ex Ser-vicemen కాలనీ, ఇంద్రకాలనీ, జనతాకాలనీ, జవహార్నగర్, ఇండస్ట్రియల్ కాలనీ, అంబేద్కర్ నగర్ మరియు ఎఎస్ఆర్ కాలనీ.. ఈయొక్క కొండ ప్రాంతాలలో నివసిస్తున్నా ప్రజలకి రవాణా సౌకర్యం లేకపోవడంతో ఈ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యొక్క సమస్యకు ప్రధాన కారణమైన అదనపు చెట్టు కొమ్మలను నరికివేయాలని జివిఎంసి అధికారులకి జనసేన పార్టీ తరుపున విన్నవించడం జరిగినది. ఈ సమస్యను వీలైనంతత్వరగా పరిష్కరించి 38J బస్సు తన రవాణ సేవలను పున: ప్రారంభించాలని జనసేన పార్టీ తరపున, ఈ సమస్యని అధికారుల దృష్టికితీసుకొచ్చారు. జనసేన నాయకులు పీలా రామకృష్ణ గారు మాట్లాడుతూ సమస్య ఎక్కడ ఉంటే అక్కడ జనసైనికులు, జనసేన పార్టీ ఉంటుందని, ప్రజల సమస్యలు వెలికి తీసి పరిష్కరించేది ఒక్క జనసేన మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పీలా రామకృష్ణ గారు, టీమ్ JCF సభ్యులు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ, ఆధ్వర్యంలో మంజుల అనే దివ్యంగురాలి కంటి ఆపరేషన్ కోసం రూ.10,000 జనసైనికుల ఆర్థిక సాయం



గూడూరు (జనస్వరం) : జనసేన పార్టీ, మెగా బ్రదర్స్ సేవా సమితి, చిరంజీవి యువత ఆధ్వర్యంలో గురువారం సుప్రీంహీరో సాయి ధరమ్ తేజ్ జన్మదినం సందర్భంగా గూడూరు పట్టణంలోని అశోకనగర్ కు చెందిన అడపాల మంజుల అనే దివ్యంగురాలి కంటి ఆపరేషన్ కోసం జనసేన నాయకులు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసైనికులు, మెగాభిమానులు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటామని అని అన్నారు.

## ముంపుకు గురైన వీధులను పరిశీలించిన టెక్కలి జనసేన నాయకులు



టెక్కలి ( జనస్వరం ) : పంచాయతీ పరిధిలో తుపాన్ తాకిడికి గురైన కొన్ని కాలనీలతో పాటు స్థానిక మండాపోలం కాలనీ నీట మునిగిపోయిన దృష్ట్యా నాయకులు వీధుల్లో పర్యటించారు. ముంపు ప్రభావిత ప్రాంతంలో పంచాయతీ అధికారులు మోటార్ పంపు సహాయంతో నీటిని తోడే యత్నం చేశారు. అయినా వర్షపాతం ఎక్కువగా నున్న కారణంచేత అక్కడ నీరు తగ్గుముఖం పట్టే పరిస్థితి కనిపించడం లేదని స్థానికంగా నివాసం ఉంటున్న వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముంపు నీటిని తోడేందుకు అదనంగా మరో మోటార్ పంపును అధికారులు సమకూర్చాలని జనసేన నాయకులు ఈ సందర్భంగా కోరారు.

## పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు వరద ముంపు ప్రాంత ప్రజలకు ఆహార పొట్లాలను పంచిన గొల్లప్రోలు జనసైనికులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు గొల్లప్రోలు పట్టణంలో వరదకు గురైన ఈ.బి.సి.కాలనీ మరియు సూరంపేట ప్రాంతంలో చేబ్రోలు జనసైనికులు సహాకారంతో గొల్లప్రోలు, చేబ్రోలు జనసైనికులు ఆహరం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గొల్లప్రోలు జనసైనికుడు చేదులూరి అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ.బి.సి కాలనీలో డ్రైనేజీ సిస్టం నిర్మించాలని మరియు సుద్దగడ్డ కాలువ ఆధునీకరణ చేయాలని, సూరంపేట ప్రజల దారి సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని జనసేన పార్టీ తరుపున తెలియజేయడం జరిగింది. రెండు రోజుల పాటు ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జనసేన నాయకులు చేదులూరి అర్జున్, పెద్దింటి శివ, బుద్దాల శ్రీనివాస్, వల్లభశెట్టి మణి, వూట మణి,మొగలి రాజా మరియు జనసైనికులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ౨౦ సంవత్సరాల యువతి పై పాస్టర్ దేవ సహాయం లైంగిక వేధింపులు : శిక్షించాలని కోరుతున్న జనసేన వీరమహిళలు



తిరుపతి ( జనస్వరం ) : తిరుపతి పట్టణానికి చెందిన ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతికి మాయమాటలు చెప్పి మానభంగం చేసిన పాస్టర్ దేవసహాయంను కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. మహిళల కోసం వారి రక్షణ కోసం కఠిన చట్టాలు అమలు చేస్తున్నామని గొప్పలు మాత్రమే చెబుతున్నారే తప్ప కింది స్థాయిలో ఏమాత్రం ఆచరించడం లేదు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారు ఎంతటి వారైనా సరే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, కేసు నమోదు చేసి సత్వరమే శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మోసపోయిన మధుమతిని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆర్థిక సహాయం అందజేసిన జనసేన వీర మహిళలు వారి కుటుంబానికి అండగా ఉంటామని, జనసేనాని దృష్టికి తీసుకెళ్తామన్నారు.


జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com


## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl